

పైప్‌లైన్ పనుల్లో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలోని పొదలకూరు రోడ్డు వెంబ డి నూతనంగా చేపడుతున్న భూగర్భ గ్యాస్ పైపులైను పనులలో అత్యంత జాగ్రత్తలు వహించాలని ఏ.జీ.పీ సిటీ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు.నగరపాలక సంస్థ కార్యాల యం కమిషనర్ చాంబర్లో కంపెనీ ప్రతినిధులు బుధవా రం కమిషనర్ ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ పైపులైను ఏర్పాటు పనులను రోజూవారీగా ఇంజనీరింగ్ విభాగానికి ముందస్తుగా తెలియజేయాలని సూచించారు. నిర్దేశించిన మేరకు మాత్రమే పైపులైను నిర్మాణ పనులను చేపట్టాలని, భూగర్భ డ్రైను, కార్పొరేషన్ తాగునీటి పైపులైన్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు వహించాలని కమిషనర్ ఆదేశించారు. కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ కళ్యాణ్ కుమార్ ఉన్నారు.

'మైనింగ్'లో ప్రభుత్వం ముద్దు నిద్ర..!

సైదాపురంలో ప్రభుత్వ ఆస్తి, ప్రజా ధనం లూటీ అవుతోంది...ప్రభుత్వానికి చేరాల్సిన సంపద కొందరు చేతికి చేరుతోంది... నిన్న వైసిపినేతలు.... నేడు టిడిపి నేతలు.... ఈ అవినీతి, అక్రమాలకు నాయకత్వం వహిస్తున్నారు...రెండేళ్ల నుంచి ఈ వ్యవహారం రాష్ట్ర, జిల్లా స్థాయిలో సంచలం కలిగిస్తోంది... వేల కోట్ల దోపిడీ జరిగిందని తెలుస్తోంది. ఇరు పార్టీల నాయకులు బయట పెడుతున్నా, బాధ్యత కలిగిన ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనం దాల్చుతున్నారో ఎవరికి అంతుపట్టడం లేదు... అప్పటి ప్రభుత్వంలో ఈ వ్యవహారానికి అప్పటి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఇప్పుడు యువనాయకులు నారా లోకేష్ నాయకత్వం వహిస్తున్నారనే విమర్శలొచ్చాయి. ఇందులో వాస్తవం ఏమిటో తేల్చి చెప్పడానికి ప్రత్యేక విచారణ జరిపి తప్పు ఎవరిదో తేల్చి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రాబట్టుకోవాల్సిన పెద్దలు మౌనం దాల్చుతున్నారు. అధినేతలు ఇలానే వ్యవహరిస్తే వారి వాటా ఎంతంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు..

- అవినీతి బయటపడుతున్నా మౌనం
- విచారణకు ఎందుకు వెనకడుగు
- నాడు జగన్..నేడు లోకేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సైదాపురం తెల్లరాయి మాఫియా సజావుగా సరుకు తరలిపోతూనే ఉన్నాయి. 2024 ఎన్నికలకు ఒక ఏడాది ముందు వైసిపిలో తెల్లరాయి కోసం లడాయి మొదలైన విషయం తెలిసిందే. అప్పుడు వైసిపిలో ఉన్న నేతల మధ్య అధిష్టానం సర్దుబాటు చేసి, తెల్లరాయి తరలించుకోడానికి అవకాశం కల్పించింది. ఎన్నికలు సమీపించడం వైసిపి నేతల మధ్య విబేధాలు రావడంతో సైదాపురం వైట్ స్టోన్స్ (ఎస్‌డబ్ల్యుఎస్) గుట్టు రట్టైన విషయం తెలిసిందే. అప్పట్లో మంత్రులు, ఎంపి, ఎంఎల్‌లు, చోటా నాయకులు ఇందులో కీలకంగా వ్యవహరించారనే విమర్శలున్నాయి. సిఎం కార్యాలయం నుంచే కథ మొత్తం నడిచిందని ఇప్పటికీ చెబుతారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ విషయంలో నిజాయతీగా వ్యవ హరించకుండా సర్దుబాటు చేసి, పంపకాలు చేశారనే విమర్శలున్నాయి. మీడియాలో కథనాలు రావడంతోపాటు, వైసిపి నేతల మధ్య వివాదం సాగింది. ఎన్నికలకు ముందు సైదాపురం తెల్లరాయి మాఫియా ఆగడాలు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతా మారిపోతుందని అందరూ భావించారు. అప్పుడు, ఇప్పుడు పెద్ద తేడా ఏమీ కనిపించడం లేదు. ఎన్నికలకు ముందే సుమారు రూ. 500 కోట్ల విలువైన సరుకు యార్డ్‌లో ఉందని తెలిసింది. సైదాపురం మైనింగ్ మాఫియా తమ వద్ద ఉన్న నిల్వలు ఎలా తరలించాలనే విషయంలో మండల పరిధిలోని యార్డ్‌ల్లోనూ, ఫ్యాక్టరీల్లోనూ విలువైన తెల్లరాయి తరలించారని తెలుస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి సైదాపురం మండలంలో తెల్లరాయి తరలిపోతున్న విషయం తెలిసిందే. ఎన్నికలకు ఏడాది నుండి చైనాలో రాయికి గిరాకీ పెరిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించకుండా నెలల తరబడి సైదాపురం నుంచి చెన్నయ్ అక్కడ నుండి చైనాకు అక్రమంగా తరలించారు. అనధికార లెక్కల ప్రకారం అప్పట్లో రూ.1000 కోట్ల సరుకు తరలించారని సమాచారం. రాష్ట్ర వ్యాపితంగా తీవ్ర చర్చ సాగడంతోపాటు, ప్రభుత్వ సహకారంపైనా విమర్శ లొచ్చాయి. వైసిపి నేతలతోపాటు, టిడిపి స్థానిక నాయకులు ఈ వ్యవహారంలో ఉన్నారు. అధి కారులకు ముడుపుల తోపాటు, బెదిరింపులు రావడంతో మౌనంగా ఉండిపోయారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఏమైనా మార్పు వస్తుందని ఆశపడ్డా ఉపయోగం లేదు. మైనింగ్ లీజు దారులకు లీజు ఇవ్వకుండా, ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందనే విమర్శ లున్నాయి. ప్రభుత్వం అధికారంలోకి ఏడాది గడుస్తోంది. వైసిపిలో ఒక ఏడాది గడిచి పోయింది. సుమారు రెండేళ్ల కాలంలో వేల కోట్లు ప్రజా ధనం దుర్వినియోగమైంది. అప్పటి ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వం ఈ విషయంలో మౌనంగా ఉండడం పట్ల ప్రజల్లో అనుమానాలు ఎక్కువవుతున్నాయి.

అప్పుడు జగన్...ఇప్పుడు లోకేష్..!

సైదాపురం విషయంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి వ్యవహార శైలికారణంగా ఏడాది పాటు తెల్లరాయిలో భారీ అవినీతి జరిగిందనే విమర్శలున్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఏడాది గడిచింది. యువనా యకులు నారా లోకేష్ వ్యవహార శైలితో తెల్లరాయి తరలి పోతుందనే ప్రచారం సాగుతోంది. తెల్లరాయి విషయంలో అప్పట్లో చక్రం తిప్పిన మాజీ మంత్రి పి.అనిల్‌కుమార్‌యాదవ్, టిడిపి నాయకులు రూప్‌కుమార్‌యాదవ్‌లు అవినీతి, అక్రమాలు బయటపెడుతున్నారు. ప్రస్తుతం సైదాపురంలో సుమారు రూ.1500 కోట్లు విలువైన తెల్లరాయి ఎగుమతులకు సిద్ధంగా ఉందని అనిల్‌చెబుతున్నారు. అప్పట్లో, ఇప్పుడు అవినీతి ఎలా జరిగిందో ఆదారాలు చూపుతున్నారు. రికార్డు ఉన్నాయని చెబుతున్నారు. ఇంత అక్రమాలు బయటపడుతున్నా కూటమి ప్రభుత్వం మౌనం వీడడం లేదు. అప్పుడు, ఇప్పుడు అధికారపార్టీ నేతలు తమ నాయకులకు దోచిపెట్టడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని, అసలు ఇందులో వారి వాటా ఎంత అనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. నీతి, నిజాయతీ గురించి చెప్పే కూటమి ప్రభుత్వం ఆదిశగా ఆడుగులు వేయాలని ప్రజలు ఆశపడుతున్నారు. ఏం జరుగుతుందో చూడాలి

మహనాడు ఏర్పాట్లు పరిశీలిస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మంత్రి ఆనం, ఎంపి వేమిరెడ్డి

మహానాడుకు భారీ ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

:నెల్లూరులోని విపిఆర్ కన్వెన్షన్‌లో ఈనెల 23న నిర్వహించనున్న జిల్లా మహానాడు ఏర్పాట్లను టిడిపి సీనియర్ నాయకులు పరిశీలించారు. బుధవారం గొలగమూడి రోడ్డులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ పరిశీలించారు. పార్లమెంట్ పరిధిలో జరగనున్న ఈ మహానాడుకు వచ్చే ప్రతినిధులకు తదితర విషయాలను పరిశీలిం చారు. అనంతరం టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడు చరిత్రలో నిలిచిపోయేలా పార్టీ పెద్దపండగలా నిర్వహిం చను న్నారన్నారు. ఇందులో పార్టీకి సంబంధించిన కీలక నిర్ణయాలపై మహానాడులో తీర్మానాలు జరుగుతాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాలన నూతన ఒరవడిలో సాగబోతోందన్నారు. వైసీపీ పాలనలో గత ఐదేళ్లు జరిగిన విధ్వంసంతో వ్యవస్థలన్నీ కుప్పకూలి పోయాయని, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో వ్యవస్థలన్నింటిని గాడిలో పెడుతోందన్నారు. పాలన మరింత జనరంజకంగా సాగేందుకు మహానాడులో తీర్మానాలు, నిర్ణయాలు జరగబోతున్నాయన్నారు. 23న జరిగే జిల్లా మహానాడును పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహానాడు ఏర్పాట్ల పరిశీలనలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న రూపల్ కుమార్ యాదవ్

అనిల్ పెద్ద అవినీతి పరుడు

- సంతపేరుతో కోటి తీసుకున్నారు
- కరోనాలో కోట్లు దండుకున్నారు
- టిడిపి నేత రూప్‌కుమార్ యాదవ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పెద్ద అవినీతి పరుడని, కోట్ల రూపాయాలు సంపాదించుకొని దూబాయ్‌లో వ్యాపారాలు చేస్తున్నారని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ విమర్శించారు. బుధవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. షోడాల అంగడి వద్ద ఉన్న ఆయనను తీసుకొచ్చి కార్పొరేటర్ నుంచి మంత్రి స్థాయికి పెంచితే తడి గుడ్డతో గొంతు కోశారన్నారు. కరోనా సమయంలో నగరంలోని ఓ ఆసుపత్రి నుంచి కోట్ల రూపాయలు దండుకున్నారని విమర్శించారు. బర్రెల సంత వద్ద కోటి రూపాయలు అంచం తీసుకున్నారని ఇవన్నీంటికి ఆధారాలున్నాయని విమర్శించారు. అనిల్‌కు సేవ చేసిన ఓ దళిత బిడ్డకు ఉద్యోగం అడిగితే ఏడు లక్షలకు అమ్మకం పెట్టార న్నారు. ఇక్కడ సంపాదించిన కోట్ల రూపాయల డబ్బుతో చెన్నయ్‌లో విలాసవంతంగా గడుపుతూ దుబాయ్ లో వ్యాపారం చేసుకుంటున్నారన్నారని ఆరోపించారు. సైదాపురం మైనింగ్ విషయంలో అనిల్‌కు ఎం సంబంధమన్నారు. అసలు నియోజకవర్గమే లేని ఆయన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పై విమర్శలు చేస్తున్నారన్నారు. అనేక మందికి విపిఆర్ మైన్ లీజు తీసిచ్చారన్నారు,. వెంకటగిరి రాజాలే నేరుగా ఈ విషయం ప్రకటించారన్నారు. ఎంతో మంది దళితులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా విద్యను అందిస్తున్న వేమిరెడ్డి అనిల్‌కు సమాధానం చెప్పాలా...అన్నారు. ఇక్కడ తరిమేస్తే పల్నాడు వెళ్లి ,ఎన్నికల్లో ఓటమి తర్వాత నిన్ను నమ్ముకున్న వారిని వదిలేసి చెన్నయ్ లో విలాసంగా బతుకుతున్నావన్నారు. ..తాను అనవసరంగా బెట్టింగ్ పాపం మోస్తున్నానని అనిల్ మాట్లాడుతూ ఉన్నారని, ,2014 లో ఎలక్షన్ సమయం లో ఓ క్రికెట్ బుకీ అనిల్‌కు రూ.5 లక్షలు డొనేషన్ ఇచ్చారన్నారు. 2017 లో జిల్లాకు ఎస్‌పిగా వచ్చిన పిహెచ్‌డి రామకృష్ణ క్రికెట్ బెట్టింగ్ పై ఉక్కు పాదం మోపి క్రికెట్ బుకిని అరెస్ట్ చేస్తే అనిల్ కు రూ.5 లక్షలు ఇచ్చానని చెప్పారన్నారు.పోలీసు స్టేషన్ రికార్డులో ఉంటుందన్నారు. బెట్టింగ్ కేసులో పోలీసులు నన్ను నంద్యాల లో అరెస్ట్ చేస్తే చేయని పాపానికి శాసనసభ్యులు అనిల్‌ను కాపాడేందుకు నేను ఆ పాపాన్ని నా నెత్తిన వేసుకున్నానన్నారు.

నేటి నుంచి సమైక్యత యాత్రలు

మత సామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణకు

29న నెల్లూరులో భారీ సదస్సు - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి 'విఎస్ఆర్' రాక

ప్రజాశక్తి-నెల్లూరు :

మతసామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణను ఆశిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో సమైక్యత యాత్రలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. బుధవారం నగరంలోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పహల్గాంలో ఏప్రిల్ 22న పాక్ ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో 26 మంది పర్యాటకులను టెర్రరిస్టులు బలిగొన్నారన్నారు. ఉగ్రదాడిని ఖండించడంలో దేశ ప్రజానీకం ప్రదర్శించిన ఐక్యత, సమైక్యతా స్ఫూర్తి ప్రజలందరూ ఒక్క తాటిపై నిలిచారన్నారు. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 26 మంది (ఇందులో నేపాల్‌కు చెందిన ఒకరు) మన రాష్ట్రానికి చెందిన చంద్రమౌళి, మధుసూదనరావులు -ఈఘోర హత్యాకాండకు బలయ్యారన్నారు.మనుషులను వారి మతాన్ని తెలుసుకుని హత్య చేయడం ద్వారా ఉగ్రవాదులు దేశంలో -మతపరమైన విభజనను తీసుకు రావాలని, మత విద్వేషాలు రెచ్చగొట్టాలని పథకం పన్నారన్నారు. దేశ ప్రజలు సమైక్యంగా నిలబడి ఈ పథకాన్ని వమ్ముచేశారని తెలిపారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం అమలు చేసింది కానీ కొన్ని శక్తులు ఉగ్రవా దానికి, మతంతో ముడేసి ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నాయన్నారు. ఉగ్రవాద వ్యతిరేక పోరాటాన్ని వదిలేసి వక్ర బుద్ధితో మతోన్మాదాన్ని, ముస్లిం వ్యతిరేకతను రెచ్చ గొట్టి దేశాన్ని బలహీనపరుస్తున్నారన్నారు. ఇలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు 29న జరిగే సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు హాజరవుతారని ఆయన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కులం, మతం, జాతి భేదం లేకుండా మన సమాజంలోని అన్ని తరగతుల ప్రజలు ఈ ఘాతుకంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ రాక్షస దాడిని ఏకోన్ముఖంగా ఖండించాయన్నారు. కాశ్మీర్ ప్రజలు కూడా ఈ హత్యాకాండను ఖండించారన్నారు. ప్రజల సమైక్యత పైన, లౌకిక విలువల పైన ఆధారపడి ఉగ్రవాద వ్యతిరేక పోరాటం సాగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, కె.అజయ్ కుమార్, ఎం.పుల్లయ్య, తుళ్లూరు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మాట్లాడుతున్న కమిషనర్ నందన్

సర్వేకు ప్రాధాన్యత : కమిషనర్

ప్రజాశక్తి -నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు, నగర వ్యాప్తంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులను పన్నుల ద్వారా సేకరించిన మొత్తాలనుంచే కేటాయించగలమని, అందుకు టాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యద ర్శులకు సూచించారు. రెవెన్యూశాఖ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వ యం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వే నిర్వహిం చాలని సూచించారు. సర్వే ప్రాధాన్యతను దష్టిలో ఉంచుకుని అదనంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ల నియామకం చేపట్టామని తెలిపారు. నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

లెనిన్ మృతికి సంతాపం

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లా ఆటో కార్మిక సంఘం సిఐటియు రూరల్ అధ్య క్షులు కె శ్యామ్సన్ వారి పెద్ద కుమారుడు కుందల లెనిన్ ఈనెల 19న ప్రమాదవశాస్తూ కాకినాడలో మతి చెందారు. బుధవారం ఆయన అంత్యక్రియల్లో ఇక్కడ జరిగాయి. ఆయన మృతదేహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. నివాళి అర్పించివారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు కటారి అజయ్ కుమార్ సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీ ప్రసాద్, సి ఐ టి యు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండ ప్రసాద్ , సిఐటియు రూరల్ కార్యదర్శి పెంచల నరసయ్య సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కట్ట సతీష్ ఆటో కార్మిక సంఘం సిఐటియు రూరల్ కార్యదర్శి ఎం సుధాకర్ సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు సిఐటి నాయకులు దేవతాటి సంపత్ కుమార్ కే సురేష్ కే పెంచలయ్య పూల నాగూర్ షాన్ వాజ్ తదితరులు ఉన్నారు.

లెనిన్ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

కందుకూరు మినీ మహానాడులో

ఏడు తీర్మానాలు ఆమోదం

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి మినీ మహానాడులో ఏడు ప్రధానమైన తీర్మానాలను ప్రతిపాదించి ఆమోదించినట్లు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించినట్లు ఆయన చెప్పారు. కందుకూరు నియోజకవర్గానికి ఆయువు పట్టు లాంటి రాళ్లపాడు రిజర్వాయర్ ఎడమ కాలువ నిర్మాణ పనులు చేయడానికి అవసరమైన నిధులను కేటాయించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా ఆమోదించటం జరిగిందని చెప్పారు. కందుకూరు ప్రాంతంలో ఉన్న మామిడి తోటలను దష్టిలో పెట్టుకొని రైతులకు ఉపయోగపడే విధంగా పల్ప్ ఇండస్ట్రీని కందుకూరు ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కోరాలని కూడా ఒక తీర్మానం చేయడం జరిగింది. కందుకూరు పట్టణంలో ప్రజలు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి దష్టికి సమస్యను తీసుకపోగా నిధులు మంజూరు చేయడానికి ఆమోదించారని కొన్ని అడ్డంకుల వల్ల పనులు తాత్కాలికంగా ముందుకు సాగకపోయినా త్వరలోనే ఆ పనులు చేపట్టడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవడానికి అధికారులు సిద్ధమవుతున్నారని మహానాడులో తీర్మానం చేశారు. మాలకొండ దేవస్థానానికి వెళ్లేందుకు ఉన్న ఒక రహదారి తో పాటు మరో రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని వాటిని ముఖ్యమంత్రి దష్టిలో పెట్టగా పనులు చేయడానికి ఆయన చర్యలు తీసుకోవడానికి సూచనప్రాయంగా అంగీకరించినట్లు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు నీటిని కందుకూరు ప్రాంతానికి తీసుకు రావడానికి కూడా చర్యలు తీసుకోవాలని కోరుతూ మినీ మహానాడు తీర్మానం ఆమోదించినట్లు తెలిపారు. ఉప్పుటేరుపై చెక్ డ్యాంల నిర్మాణం చేయాలని తీర్మానం చేశారు.కందుకూరు నియోజకవర్గానికి సంబంధించిన కీలకమైన తీర్మానాలను కడపలో జరిగే మహానాడులో ఆమోదానికి పెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గ అభివద్ధికి తీవ్రంగా కషి చేస్తున్నామని మినీ మహానాడులో ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు.

ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎల్ఎ

రూప్ కాదు..పెద్ద డూప్

వైసిపి నాయకురాలు పొట్టేళ్ల శిరీష

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సైదాపురం అక్రమ మైనింగ్ విషయంలో అనిల్‌కుమార్ యాదవ్ ఆధారాలతో బయటపెడితే అందుకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమాధానం చెప్పలేదని, రూప్‌కుమార్ యాదవ్ అభూత కల్పనతో డూప్ చేస్తున్నారని వైసిపి నాయకురాలు, మాజీ జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పొట్టేళ్ల శిరీష వి వ ు ర్శి ం చా ర ు . బుధవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అక్రమ మైనింగ్ విషయంలో విపిఆర్ సమాధానం చెప్పరా అని ప్రశ్నించింది. ఎంపి వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి వేల కోట్లు దోపిడీ చేసి, లక్షల రూపాయలు ధానం చేస్తే దైవంగా మారుతారా అన్నారు. అనిల్‌కుమార్ యాదవ్ అధారాలతో సహా బయటపెడితే సమాధానం చెప్పలేక రూప్‌కుమార్ యాదవ్ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. క్రికెట్ బెట్టింగ్ విషయంలో బుకీల వద్ద రూప్‌కుమార్ డబ్బు తీసుకుంటే అది అనిల్‌కు మచ్చగా మారిం దన్నారు. .. బెట్టింగ్ విషయంలో విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. పశువుల సంతకు కోటి రూపాయలు అనిల్ లంచం తీసుకున్నారని నిందలు వేశారన్నారు. ఇందులో వాస్తవం లేదన్నారు. కోవిడ్ సమయంలో ఓ ఆసుపత్రి నుండి అనిల్ కోట్ల రూపాయలు తీసుకున్నారని చెప్పారని, అది నిరూపించాలన్నారు. మైనింగ్ విషయంలో విచారణ జరిపితే వాస్తవాలు బయటకొస్తాయన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న శిరీష

పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పార్కులలో మౌలిఇక వసతులను కల్పించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదే శించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ బుధవారం స్థానిక నీలగిరి సంఘం, గణేష్ ఘాట్ పరిసర ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం డివిజన్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న శానిటేషన్ పనులను పర్యవేక్షించారు.

కార్యదర్శులతో సమీక్ష

ప్రజాశక్తి -నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రతిరోజు జరిగే పారిశుధ్య నిర్వహణ పనులకు హాజరయ్యే కార్మి కుల మస్టర్ హాజరును క్రమం తప్పకుండా పరిశీలించాలని కమిషనర్ వై.ఓ నందన్ సచివాలయ వార్డు శాని టేషన్ కార్యదర్శులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వ హించారు. కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధుల హాజరును సంభంధిత శానిటేషన్ అధికారులు, వార్డు సచివాలయం శానిటే షన్ కార్యదర్శి, మేస్త్రీలు క్రమం తప్పకుండా పర్యవేక్షిం చాలని ఆదేశించారు. .వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, సూపరింటెండెంట్ సులోచన, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు

ఆధునిక హంగులతో పార్కు..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో అధునాతన హంగులతో మరో పార్క్ ప్రజలకు అందుబాటులోకి రానున్నది. పాత దివి లింగయ్య నాయుడు పార్కును పెద్ద సిటీలలో అందంగా ఉండే పార్కులతో పోటీపడే విధంగా తీర్చిదిద్ది నిర్మాణం పూర్తి చేస్తున్నారు. త్వరలోనే ఈ పార్కు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. మూడేళ్ల కిందట పురాతన కాలం నాటి పార్కుని అందంగా నిర్మించాలని ఉద్దేశ్యంతో దాదాపు రూ. 50 లక్షలు దీనికి మున్సిపాలిటీ కేటాయించింది. టెండర్లు అప్పట్లోనే పూర్తి చేశారు. పాత పార్కుని పూర్తిగా తొలగించి కొత్త పార్కు నిర్మాణానికి చర్యలు

త్వరలో ప్రారంభోత్సవం

ప్రారంభించారు. అయితే పనులు ముందుకు సాగలేదు. కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చొరవతో పార్కు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. పార్కులో చిన్న పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులతో పాటు సెటిల్ కోర్టు ,జిమ్ము నిర్మాణం కూడా చేపట్టారు. ఇప్పటికే మార్కు వాతావరణాన్ని కల్పించే విధంగా గోడలకు రంగులు అందంగా అద్దరు. రకరకాల చెట్లు ,పూల మొక్కలను పార్కులో నాటారు. పార్కులో నాటేందుకు లారీలు కొద్దీ మొక్కలను కడియం వంటి ప్రాతాల నుంచి తీసుకువచ్చి నాటడం జరిగింది. రెండు లక్షల రూపాయలు విలువచేసే ఓ చెట్టుని ఈ పార్కులో ఏర్పాటు చేశారు. పార్క్ ముక ద్వారం వద్ద గ్రానైట్ రాళ్లతో అందాలను అద్దుతున్నారు. ప్రజల కళ్ళు జిగేల్ అనే విధంగా లైట్లు అమరుస్తున్నారు. పార్క్ ప్రారంభోత్సవానికి తుది మెరుగులు కాంట్రాక్టర్ పొడపాటి నాగేశ్వరరావు దగ్గరుండి దిద్దుతున్నారు. పార్కు అందంగా ప్రజలకి అన్ని విదాల అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణం చేయడానికి మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణపతి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ పార్కు నిర్మాణం పూర్తి అయితే కందుకూరు పట్టణ ప్రజలకు రెండో పార్కు అందుబాటులోకి వచ్చినట్లు అవుతుంది. ఇప్పటికే ఆర్టీసీ డిపో వద్ద చిల్డ్రన్స్ పార్క్ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతుంది. చిన్నపిల్లలు, పెద్దలు ఆర్టీసీ డిపో పక్కన ఉన్న చిల్డ్రన్స్ పార్కును బాగా ఉపయోగించుకుంటున్నారు.

పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన ఆటవస్తువులు

ఆధార్ స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలంలోని తుమ్మలపెంట సచివాలయంలో ఎస్‌టి ఆధార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధార్ లేని ఎస్‌టి ప్రజలందరూ కూడా వినియోగించుకోవాలని ఎంపిడిఒ వారి పర్యటనలో తెలియజేశారు. అన్నగారిపాలెం, తుమ్మలపెంట గ్రామపంచాయతీలోని ఆరు ఎస్‌టి హాబిటేషన్ నుంచి ప్రజలను ఈ ఆధార్ సెంటర్ కేంద్రానికి తీసుకుని వచ్చి ఆధార్ చేయించే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో తుమ్మలపెంట, అన్నగారిపాలెం పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఆధార్ సెంటర్ నుంచి సుమారుగా 60మంది ఎస్‌టిలకు ఆధార్‌ను జనరేట్ చేశారు.

వాటర్‌ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట పంచాయతీ పరిధిలోని మజారా గ్రామమైన గండువారిపల్లి శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైఎస్ఆర్ సుజల స్రవంతి అనే పథకంతో కేవలం రూ.5లకే కార్డు ద్వారా నీటిని ఎఎస్‌పేటలో, మండల పరిధిలోని అనేక గ్రామాలలో నీటిని ట్యాంకుల ద్వారా, ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన, మినీ వాటర్ ప్లాంట్లకు సప్లై చేసి, ఆయా గ్రామాల ప్రజలకు కేవలం ఐదు రూపాయలకి నీటిని అందించే వారిని, కొద్దికాలం తర్వాత అక్కడ పనిచేస్తున్న సిబ్బంది, కాంట్రాక్టర్లు సకాలంలో కరెంటు బకాయిలు చెల్లించలేదని, విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో, ఆ ప్లాంట్లు నిరుపయోగంగా మారిపోయాయని, ఇకనైనా ఈ విషయాన్ని కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం, ఉన్నతాధికారులు, మండల అధికారులు గుర్తించి, ప్లాంట్లను వినియోగంలోకి ఇచ్చి ,ఐదు రూపాయలకే నీళ్లు అందించాలని, ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కొత్త కొత్తగా పల్లె ప్రాంతాల్లో, మండల పరిధిలో, కొంతమంది వ్యక్తులు ప్లాంట్లు నిర్మించుకొని, ఒక్కొక్క క్యాను రూ.15 వసూలు చేస్తూ, పేదవారి నడ్డి విరుస్తున్నారని కావున ఈ విషయాన్ని, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దిలియాజ్, సలాం, ఎస్‌డి అస్లాం, సిఐటియు నాయకులు గయాజ్, గ్రామస్తులు, వార్డ్‌మెంబర్లు, పేదలు కోరుకుంటున్నారు.

విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-సంగం

సంగంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు పలు ఇళ్లు, దుకాణాలలో కరెంట్ మీటర్లను తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఎడిఇ పరుశుధరామయ్య, ఎఇ సుధీర్‌లు దుకాణాలు, ఇళ్ళలో అడిషనల్ లోడింగ్, కరెంట్ తెఫ్ట్ ఏమైనా ఉందా.. అని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. కరెంట్ తెఫ్ట్ జరిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జూనియర్ లైన్‌మెన్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఎఎస్‌పేటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మ వెలసి ఉన్న గ్రామంలో పర్యాటక ప్రాంతానికి ఆమడ దూరంలో ఉందని ఇక్కడకు వచ్చే భక్తులు, గ్రామస్తులు పత్రికాముఖంగా వాపోయారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో పార్టీలకు సంబంధం లేకుండా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మంత్రి పదవి తప్పక వరిస్తూ ఉండడం ఆనవాయితీ కానీ ఆత్మకూరు నియోజకవర్గం లో ఒక మండల మైనటువంటి అనుమసముద్రంపేట గురించి పట్టించుకునే నాయకుడే కరువయ్యారు. ఎలక్షన్ సందర్భంలో మాత్రం ఎఎస్‌పేటను కొత్తకొత్త హంగులతో, రోడ్లు వెడల్పు చేస్తామంటూ, డ్రెయినేజీ వ్యవస్థను బాగు చేస్తామంటూ, సెంటర్ లైటింగ్ వేసి, ఇక మొత్తంలో నిధులను కేటాయించి ఈ ఏరియాను డెవలప్ చేస్తామని ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలలో నాయకులు ఎలక్షన్ల సందర్భంగా చేసిన వాగ్దానాలను గుర్తు చేశారు. వేసవికాలంలో మండుటెండలో యాత్రికులు ఈ ప్రాంతానికి రావాలంటే కనీసం బస్టాండ్‌లో బస్ షెల్టర్ కూడా లేకుండా ఉండడం వల్ల యాత్రికులు ఎర్రటి ఎండలు చంటి బిడ్డలతో బస్సుల కోసం ఎదురు చసే సందర్భాలు ఎన్నో ఇక్కడ దర్శనమిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా ఈ విషయాన్ని గుర్తించి, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తమ గ్రామంపై ప్రత్యేకత చూపాలని వేడుకుంటున్నారు.

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని మండల హెడ్‌క్వార్టర్ పరిధిలో సమయపాలన పాటించకుండా విచ్చలవిడిగా రాత్రి 11 గంటల సమయంలో కూడా బెల్ట్ మద్యం అమ్మకాలు జరుగుతూ ఉన్నాయి. ఈ విషయాన్ని గ్రహించి, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీసే బెల్ట్ యజమానులపై కేసు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

సింహవాహనంపై కామాక్షితాయి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన భక్తుల కొంగు బంగారం కోర్కెలు తీర్చే కల్పవల్లి జొన్నవాడ గ్రామంలో పినాకిని నదీ తీరాన కొలువైన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వరోజు బుధవారం స్వామి అమ్మవార్లు సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ పుణ్యాహవాచనం కలిసారాధన దేవి సప్తశతి ఖడ్గమాల తదితర పూజలను నిర్వహించారు. రాత్రికి స్వామి అమ్మవార్లను సింహ వాహనంపై కొలువు తీర్చి పూలతో శోభాయమానంగా అలంకరించి విద్యుత్ దీపాలంకరణ నడుమ మేళతాళాలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

నేడు హంస వాహన సేవ

శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి గురువారం హంస వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఆర్వ భూమి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్యం అధ్వానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని స్థానిక ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని గ్రామస్తులు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి సమయాల్లో హాస్పిటల్‌కు పోవాలంటే భయం భయంగా ఉందని, ఇవాళ విష సర్పాలు ఎక్కువగా ఆ దారిన కనబడుతూ ఉన్నాయని, విపరీతంగా చెట్లు పెరిగిపోవడంతో భయానకంగా తయారైందని తెలిపారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారానైనా శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

టిడిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను అందరినీ కలుపుకొని పోతూ పార్టీని ముందుకు నడిపించాలని ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తెలిపారు. మండలంలోని వేంపాడు, రామాపురం, వరికుంటపాడు పంచాయతీలో గ్రామ కమిటీల సమావేశం బుధవారం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరికుంటపాడు మండలం, గ్రామ నాయకులు హాజరయ్యారు. వరికుంటపాడు మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలపై ఎంఎల్ఎ చర్చించారు. పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పదవులపై సమీక్షించారు. అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ పదవులు వచ్చేలా ప్రణాళికలు చేయాలని తెలియజేశారు. పార్టీ విధివిధానాలను తెలుసుకొని పాత, కొత్త, కలయికలు ఐకమత్యంతో మెలగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోనికి తీసుకుపోవాలని తెలియజేశారు. అనంతరం వేంపాడు గ్రామ కమిటీల పేర్లను నమోదు చేసుకున్నారు. అందరి ఆమోదంతోనే కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎంఎల్ఎ దిశానిర్దేశం చేశారు. అంతకుముందు మూడు పంచాయతీలకు సంబంధించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్ఎ తెలియజేశారు. ముందుగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు గ్రామస్తులు మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి భాస్కర్ నాయుడు, మాజీ మండల కన్వీనర్ వెంకయ్య, జెడ్‌పిటిసి నాగేంద్ర, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, ఆవుల అరుణమ్మ, పోక మహేష్, నాదెల రాజా, పోద మాధవ, పేరం సుధాకర్ రెడ్డి, నూతలపాటి వెంకటనారాయణ, ఎస్‌సి సెల్ అధ్యక్షులు తాతపూడి లాభాన్, వడ్లమూడి నాగేంద్ర, మానం కొండలరావు యాదవ్, బాల వెంకయ్య, కాకర్ల మహేష్, మీసాల బసవయ్య, భోగ్యం రత్తయ్య, మేడపల్లి వెంకటగిరి, టిడిపి నాయకులు ముఖ్య నేతలు మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న డిపిఎల్ఒ పుట్టా రమణయ్య

నిధుల దుర్వినియోగం అవాస్తవం

- డిపిఎల్ఒ పుట్టా రమణయ్య

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మైపాడులో ఎటువంటి నిధులు దుర్వినియోగం కాలేదని డిపిఎల్ఒ పుట్టా రమణయ్య తెలిపారు. బుధవారం మండలంలోని మైపాడు గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగ ఆరోపణపై డిపిఎల్ఒ విచారణ నిర్వహించారు. ఈ విచారణ నిమిత్తం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైపాడు పంచాయతీలో ఎటువంటి నిధులు దుర్వినియోగం కాలేదని సదరు ఆరోపణ అర్జీదారుడుకు సమక్షంలో అన్ని ఫైల్స్ పరిశీలించామని తెలిపారు. పరిశీలించిన మీదట అర్జీదారుడు కూడా సమ్మతించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగం వెంకయ్య మాట్లాడుతూ తనపై వచ్చిన ఆరోపణలు నిజమైతే తక్షణమే తన నగదు పంచాయతీకి కట్టి తన సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని తెలిపారు. మైపాడు గ్రామం అంటే ఒక విశిష్ట సంప్రదాయం అన్న గ్రామం అని మళ్లీ ఇటువంటి అసత్య ఆరోపణలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలపై సానుకూల స్పందన

ప్రజాశక్తి-బిట్రగుంట

విక్రమ సింహపురి ఎక్స్‌ప్రెస్ హోల్డింగ్, బిట్రగుంట రైల్వేలోని పలు సమస్యలపై సౌత్ సెంట్రల్ రైల్వే ఎన్ఎఫ్ఐఆర్ అధ్యక్షులు డాక్టర్ మర్రి రాఘవయ్య సానుకూలంగా స్పందించా రని బిట్రగుంట పెన్షన్ అసోసియేషన్ వర్కింగ్ చైర్మన్ నూకసాని శ్రీనివాసులు పేర్కొన్నారు. బిట్రగుంట రైల్వే పలు సమస్యలపై బిట్రగుంట పెన్షన్ అసోసియేషన్ చైర్మన్ చెంచయ్య, వర్కింగ్ చైర్మన్ నూకసాని శ్రీనివాసులు, సెక్రటరీ గోవిందరాజులు సౌత్ సెంట్రల్ రైల్వే ఎన్ఎఫ్ఐఆర్ అధ్యక్షులు డాక్టర్ మర్రి రాఘవయ్యను గూడూరులో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వర్కింగ్ చైర్మన్ నూకసాని శ్రీనివాసులు మాట్లాడుతూ బిట్రగుంటలో రైల్వే పరంగా వందల ఎకరాలు రంగస్థలం ఖాళీగా ఉందని, రైల్వేపరంగా చిన్న పరిశ్రమను స్థాపిస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుందని, కరోనా సమయంలో ఆపిన రైళ్లను తిరిగి నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని, విక్రమ సింహపురి ట్రైన్ ఆపాలని తెలపడంతో ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే ఉన్నత అధికారులతో కేంద్ర రైల్వే మినిస్టర్లతో రైల్వేబోర్డు సభ్యులతో మాట్లాడి బిట్రగుంట లో రైల్వే పరంగా అభివద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మర్రి రాఘవయ్యను అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పి.జీవన్‌కుమార్, బిట్రగుంట పెన్షన్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి ఐకాన్ పోటీలో 'గీతాంజలి' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి బి.గోవర్ధన్ మే మూడవ వారంలో కర్ణాటక రాష్ట్రం మంగుళూరు ఎనిపోయాడీమ్ యూనివర్శిటీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఐకాన్ యూత్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో గోవర్ధన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతపూర్లోని జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్శిటీలో కేవలం రెండు స్థానాలు ఉంటే గోవర్ధన్ ఒక స్థానానికి ఎంపికై ఎన్ఎస్ఎస్ విభాగానికి ప్రాతినిథ్యం వహించి జట్టు లీడర్‌గా ఎంపికై అంతర్జాతీయ స్థాయి పోస్టర్ ప్రజెంటేషన్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నారన్నారు. ఈ కారణంగా తమ కళాశాల పేరు ప్రతిష్టతలు మరింత ఇనుమడింపజేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.మురళీకృష్ణ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పద్మశ్రావ్య, తదితరులు ఉన్నారు.

కూటమి ప్రభుత్వ వైఫల్యం

ప్రజాశక్తి-కోవూరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 11 నెలల కాలవ్యవధిలో అన్ని విభాగాల్లో వైఫల్యం చెందిందని, అసలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసిపి లీగల్ సెల్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోవూరులోని పాటూరు రోడ్డులో ఉన్న వైసీపీ మండల కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ 11 నెలల పాటు వైసిపి నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం తప్ప అభివృద్ధి కార్యక్రమాలు చోటు చేసుకోలేదన్నారు. ఈ విధంగా తప్పుడు కేసులు బనాయించడం, చెడు సాంప్రదాయాలకు దారి తీసేలా ఉందన్నారు. కేవలం వైసిపి నేతలు, కార్యకర్తలే లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం జరుగుతందని, ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అలవికాని హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఐదు సంవత్సరాల్లో వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధిపై కావాలనే మోసాలు జరిగాయని, వెలికి తీసేలా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గత వైసిపి పాలనలో 2.49 పైసలకు విద్యుత్ కొనుగోలు చేస్తే దానిపై గగ్గోలు పెట్టిన కూటమి ప్రభుత్వం నేతలు వారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యాక్సిస్ అనే ప్రయివేట్ సంస్థ దగ్గర 4.60 పైసలకు విద్యుత్ కొనుగోలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తాము చేస్తే మంచిది కాదు.అదే సాంప్రదాయాన్ని ఈ ప్రభుత్వం చేస్తే మంచిదని గొప్పలు చెప్పుకోవడం వారికే దక్కిందన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచము అని చెప్పిన ఈ కూటమి ప్రభుత్వం యడాపెడా విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల పేద మధ్య తరగతుల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఈ ప్రభుత్వంలో జరుగుతున్న మోసాలను ఒక కంట గమనిస్తూనే ఉన్నారన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రూ.2 లక్షల 35 కోట్లు అప్పులు చేస్తే ఆంధ్రప్రదేశ్ శ్రీలంక లాగా అయిపోతుందని గగ్గోలు పెట్టిన ఈ కూటమి నేతలు తాము అధికారంలోకి వచ్చిన 11 నెలల కాల వ్యవధిలో రూ.150 లక్షల కోట్లు అప్పులు చేయడం సమంజసమా అని ప్రశ్నించారు. 99 పైసలకే విశాఖ లాంటి వమా నగరంలో ప్రభుత్వ స్థలాలను వారి అనుమయలకే కట్టబెట్టడంలో అంతర్యం ఏమిటన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో 1.60 లక్షల మంది నాటంటీర్లు ఉంటే గత ప్రభుత్వం వారికి రూ.5వేలు చెల్లిస్తే తాము అధికారంలోకి రాగానే వారి రూ.10 వేలు ఇస్తామని చెప్పి ఆ వ్యవస్థ రదుకోద చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. దళితులపై దాడులు జరుగుతున్నాయని, చివరకు తిరుపతి, సింహాచలం లాంటి దేవాలయాల్లో కూడా భక్తుల ప్రాణాలకు ఈ ప్రభుత్వం రక్షణ లేకుండా పోయిందన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఎర్చుడా అని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమతీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్పే ప్రమాదం ఉండన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్ రెడ్డి, వైసిపి లీగల్ సెల్ నేతలు శ్యామాచార్యులు, చెంచురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జునరావు, రాజేష్కుమార్, బాలకష్ణ, చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి

సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు వారికి కేటాయించిన విధులు, బాధ్యతల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. కొంతమంది ఉద్యోగులు ఉదయం రావడం, వెళ్లిపోవడం.. సాయంత్రం రావడం వెళ్లడం జరుగుతుందని అటువంటి వారు తమ తీరు మార్చుకోవాలన్నారు. లేనిపక్షంలో అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీవ్రస్థాయిలో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. సర్వేల విషయంలో నిర్లక్ష్యం చూపే వారిపై తగుచర్యలు తీసుకుంటామన్నారు.

ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ పరిశీలన

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సచివాలయ పరిధిలో ఉన్న ఎస్‌డబ్ల్యూపిసి షెడ్‌ను పరిశీలించారు. ఇంటింటి నుండి సేకరించిన చెత్తను ఈ షెడ్‌లో వేరు చేసి పనికివచ్చే ఎరువుగా తయారు చేసే విధానం గురించి చర్చించారు. ఎంపిడిఒ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు నరేంద్ర, సుధీర్, రామ్, కిరణ్, సమద్ పాల్గొన్నారు.

మాట నిలబెట్టిన ప్రభుత్వం

- సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులిగుంట మధుమోహన్ రెడ్డి

ప్రజాశక్తి-జలదంకి

సాగునీరు విడుదల చేస్తున్న దృశ్యం

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాప్రతినిధుల మాట నిలబెట్టిందని సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి కొనియాడారు. మండలంలోని చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అన్నవరం అవుట్ పోల్స్ దగ్గర నీటిలాకులను ఎత్తి సోమశిల జలాలను బుధవారం విడుదల చేశారు. బ్రాహ్మణక్రాక, గౌరవరం మేజర్లకు సాగునీటిని వదిలారు. దాంతో అన్నవరం మర్రిమాను చెరువు, జలదంకి పెద్ద చెరువు, టెంకవారిపాలెం చెరువు, లేదో ట గంగమ్మ చెరువు, లింగరాజు అగ్రహారం చెరువులకు సోమశిల జలాలను విడుదల చేశారు. సుమారు 12వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం తమకు సహాయపడిందని ఈ సందర్భంగా ఆయకట్టు చెరువుల నూతన చైర్మన్‌ల తరఫున పులిగుంట ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా ఇందుకు సహాయపడిన జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి కావలి ఎంఎల్ఎలు కాకర్ల సురేష్ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సోమశిల డిఇ శరత్ కుమార్, ఎఇ నాగార్జున రెడ్డి, గౌరవరం మేజర్ డిఇ మధుసూదన్ రావు, గౌరవరం మేజర్ ఎఇ శ్రీవర్ధన్, సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, ఒంటేరు జయచంద్ర రెడ్డి, చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రెసిడెంట్ పూనూరు భాస్కర్ రెడ్డి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ పులిం విజయ్ భాస్కర్ రెడ్డి, గౌరవరం మేజర్ -2 అధ్యక్షులు పూనం మల్లారెడ్డి, బ్రాహ్మణక్రాక మేజర్-3 అధ్యక్షులు వేలమూరి పాండురంగారెడ్డి, బ్రాహ్మణక్రాక మేజర్-2 అధ్యక్షులు చిత్తం శ్రీనివాసరెడ్డి, ముచాల మధుసూదన్ రెడ్డి, శివ కోటయ్య, సిబిఆర్ కింద బ్రాహ్మణక్రాక, గౌరవరం మేజర్ ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఎంఎల్ఎ ఆశీర్వాదం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం తెల్లగుంట గ్రామానికి చెందిన పాశం శ్రీనివాసులు - అరుణ దంపతుల కుమార్తె సాయి చందన వివాహం కావలి పట్టణంలోని బందావనం కాలనీలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

రాజీవ్‌గాంధీ వర్థంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

దేశానికి సాంకేతికతను తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ అని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వన్నం నాగరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద ఎఐసిసి పిలుపుమేరకు ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చేవూరు శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ అతిచిన్న వయసులో భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి భారతదేశానికి దిశదశ చూపించి ఆధునిక టెక్నాలజీని రూపొందించి భావితరాల భవిష్యత్తుకు ముందే బాటలు వేసి అలాగే యువతకు 21 సంవత్సరాలు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకే హక్కు కల్పించిన మహనీయులు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సిహెచ్ మణికంఠ, కాజా సుల్తాన్, ఇమాన్, వెంకీ, సురేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

మినీ మహానాడు ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-సంగం : ఆత్మకూరులో గురువారం జరిగే మినీ మహానాడుపై సంగం సొసైటీలో టిడిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు ఎఎంసి ప్రాంగణంలో 22న జరిగే మినీ మహానాడును టిడిపి నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎలు పాల్గొంటారని తెలిపారు. మినీ మహానాడుకు వచ్చే టిడిపి నాయకులు, కార్యకర్తలు సభ్యత్వం కార్డు, పచ్చ చొక్కా ధరించి రావలెనని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి బాణా శ్రీనివాసులు రెడ్డి, సంఘం సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు, పిట్టు పట్టాభిరామిరెడ్డి, టిడిపి ఎస్‌సి నాయకులు ఉక్కాల శ్రీనివాసులు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

PASSPORT LOST

I, **KAVAL REDDY SRINIVASULU REDDY,** S/o **KAVAL REDDY RAMAKRISHNAREDDY,** residing at D.No. 24/7/124,3 rd Street, Beside Dega Enclave, Magunta Layout, Nellore- 524003, SPSR Nellore District, Andhra Pradesh, India hereby declare that my Original Passport bearing No. **H3885447** Date of Issue: 04-05-1987,Date of Expiry: 03-05-1997 was lost by me while obtaining xerox near Magunta Layout, Nellore on 02-05-2025.

If found, kindly return it to the above address.

In the Court of the Principal District Judge : Nellore

I.A.No. 215 / 2024

A.S.No. /2024

Posamreddy Kusuma @
Posinareddy Kusuma - Petitioner/Appellant

Vs

Siddareddy Ramana Reddy
- Respondent / Respondent

Notice to Respondent

Siddareddy Ramana Reddy,
S/o **S.Malla Reddy,**
Property Owner, Cheppala Factory Centre, Balaji Nagar, Nellore City.

పై నెంబరున పిటిషనరు/అప్పిలెంటు మీ మీద పై వారికోర్టులో అప్పిల్ దాఖలు చేయుటలో ఆలస్యము జరిగినది. ఆలస్యమును మన్నించమని ఐ.ఎ.నెం. 215/2024 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-05-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

చుండూరి హరినారాయణ
పిటిషనర్ / అప్పిలెంట్ తరపు న్యాయవాది,
నెల్లూరు.